# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**52-యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళుట**

(JESUS GOES BACK TO HEAVEN



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**

## 52-యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళుట (JESUS GOES BACK TO HEAVEN)



# 52 - యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళుట

(JESUS GOES BACK TO HEAVEN)

*అపో.కా 1:9-11*

యేసు ఒలీవల పర్వతముపై తన శిష్యులతో మాట్లాడుచు, అంతలోనే అకస్మాత్తుగా గాలిలోకి లేచి పైకి వెళ్ళసాగెను. అంతకుముందే, యేసు తన శిష్యులతో "మీరు వెళ్ళి సమస్త జనులకు నా గురించి బోధించి వారికి బాప్తీస్మమివ్వుడి" అని చెప్పెను. యేసు సదాకాలము వారితోనుందునని వారికి వాగ్దానమును ఇచ్చినాడు. తన తండ్రియైన దేవునితో ఉండుటకు ఆయన పరలోకమునకు వెళ్ళుచున్నాడు. యేసు ఆకాశములోకి వెళ్ళి పూర్తిగా అదృశ్యమైన తరువాత ఇరువురు దేవదూతలు దిగి వచ్చి యేసు మరల ఒక రోజు తిరిగి రాబోవుచున్నాడని శిష్యులకు తెలిపెను. తన స్నేహితులను అందరిని పరలోకమునకు తీసికొని వెళ్ళుటకు ఏదో ఒక రోజు యేసు క్రీస్తు రాబోవుచున్నాడు. ఇది చాలా అద్భుతము కదా! తరువాత శిష్యులు ఎంతో ఆనందముతో యెరూషలేముకు తిరిగి వెళ్ళెను.

ప్రార్థన

ప్రియమైన యేసు! మేము నీతో పరలోకమునకు చేరే రోజు మాకు ఎంతో సంతోషకరమైనది. అప్పటివరకు మేము నీతో ప్రార్థనలో మాట్లాడుటను మాకు బోధింపుము. అప్పటివరకు బైబిల్ చదువుటను మాకు నేర్పింపుము. దీనిద్వారా మేము నీకు మరింత దగ్గరకుటకు మాకు సహాయము చేయుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 12:26

"నేను ఎక్కడు ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును."

## బైబిల్ లోని జీవులు

# గ్రద్ద



గ్రద్ద చాలా బలమైన మరియు పెద్దదైన పక్షి. ఇది మనము చూడలేనంత ఎత్తునకు ఎగిరి వెళ్ళును.

అదేవిధంగా యేసు ఆరోహణుడై తిరిగి పరలోకమునకు వెళ్ళునప్పుడు ఈ గ్రద్దవలెనే పైపైకి వెళ్ళుచూ మనము చూడలేనంత ఎత్తునకు వెళ్ళి అదృశ్యమాయెను.

## అపో.కా 1:9-11

9ఈ విధంగా చెప్పాక వాళ్ళ కళ్ళ ముందే ఆయన
పరలోకానికి తీసుకు వెళ్ళబడ్డాడు. వాళ్ళకు కనపడ
కుండా ఒక మేఘం ఆయన్ని కప్పివేసింది. 10ఆయన
వెళ్తూ ఉంటే వాళ్ళు దీక్షతో ఆకాశం వైపు చూస్తూ
నిలుచున్నారు. అకస్మాత్తుగా తెల్లని దుస్తులు వేసుకొన్న
యిద్దరు వ్యక్తులు వాళ్ళ ప్రక్కన నిలుచొని వాళ్ళతో,
11"గలిలయ ప్రజలారా! ఆకాశంలోకి చూస్తూ
ఎందుకు నిలుచున్నారు? మీ నుండి పరలోకానికి
తీసుకు వెళ్ళబడిన ఈ యేసు మీరు చూస్తున్నప్పుడు
పరలోకానికి వెళ్ళినట్లే మళ్ళీ తిరిగి వస్తాడు" అని
అన్నారు.

Translated by CLCI Bible College - Nidubrolu